

ఆధార్ అప్‌డేట్ గడువు పొడిగింపు

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -92 ఆదివారం 15 జూన్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్‌కు రావాలి

### గద్దర్ అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం రేవంత్

- సినీ పరిశ్రమ అభివృద్ధికి సహకరిస్తాం
- ప్రభుత్వపరంగా కొన్నిసార్లు కఠిన నిర్ణయాలు
- కానీ, మిమ్మల్ని అభిమానంగా చూసుకుంటాం
- 'తెలంగాణ రైజింగ్-2047' డాక్యుమెంట్‌లో..
- ఒక చాప్టర్ సినీ పరిశ్రమకు కేటాయిస్తాం
- దానికి తగ్గట్లుగా ప్రణాళికను రచించండి
- రాష్ట్ర అభివృద్ధిలో మీరు భాగస్వాములు కావాలి
- ఇంకా 22 ఏళ్లు క్రియాశీల రాజకీయాల్లో ఉంటా
- గద్దరన్న అంటే ఒక చైతన్యం.. ఒక విప్లవం



**హైదరాబాద్, జూన్ 14( జర్నలిస్ట్ వార్త):** "రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా కనిపిస్తుంది. ప్రభుత్వాన్ని నడిపేటప్పుడు కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. కానీ, మిమ్మల్ని అభిమానంగా చూసుకుంటుంది. మీ అభివృద్ధికి నూటికి నూరు శాతం తోడ్పాటునందిస్తుంది. మిమ్మల్ని ప్రోత్సహించడానికి, అభినందించడానికి, మీకు సముచిత స్థానం కల్పించడానికి ప్రయత్నం చేస్తుంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సినీ ప్రముఖులను ఉద్దేశించి అన్నారు. తెలంగాణ రాష్ట్రం 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీని సాధించాలన్న లక్ష్యంతో రూపొందిస్తున్నమిగతాది 2లో...

## విమాన ప్రమాద ఘటనపై ఐదుగురితో కమిటీ

- వివిధ రంగాల నిపుణులతో ఉన్నతస్థాయి దర్యాప్తు
- బ్లాక్‌బాక్స్ విశ్లేషించాక అసలు విషయాలు గుర్తింపు
- భవిష్యత్‌లో ప్రమాదాలు జరక్కుండా లోతుగా అధ్యయనం
- కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు




న్యూఢిల్లీ **జూన్ 14( జర్నలిస్ట్ వార్త):** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయచర్యలు చేపట్టినట్లు తెలిపారు.మిగతాది 2లో...

## రైతులను పరామర్శించేందుకు వెళుతుంటే రాళ్లదాడా..?

### వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు



**అమరావతి, జూన్ 14( జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో అన్యాయానికి గురవుతున్న రైతులను పరామర్శించేందుకు వెళుతుంటే రాళ్ల దాడి చేయించారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ మేరకు ఈరోజు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి జగన్ ట్వీట్ చేశారు. పొగాకు పంటకు కనీస మద్దతు ధరలు లభించక రైతులు అన్యాయానికి గురవుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లాలోని పొదిలిలో రైతులను పరామర్శించి భరోసా చెప్పేందుకే తాను అక్కడికి వెళ్లానని జగన్ తెలిపారు.మిగతాది 2లో...

## నీట్ యూజీ-2025 ఫలితాలు విడుదల... తెలుగు విద్యార్థుల హవా



- తెలంగాణ నుంచి 41,584 మంది,
- ఏపీ నుంచి 36,776 మంది అర్హత
- తెలంగాణ నుంచి కాకర్ల జీవన్‌కు 18వ ర్యాంక్
- ఏపీ నుంచి దర్బా కార్తీక్‌రామ్‌కు 19వ ర్యాంక్
- మే 4న దేశవ్యాప్తంగా నీట్ యూజీ పరీక్ష

**అమరావతి, జూన్ 14( జర్నలిస్ట్ వార్త):** దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నీట్ యూజీ 2025 పరీక్ష ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) అధికారులు ఈ ఫలితాలను అధికారికంగా ప్రకటించారు.
వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 4వ తేదీన నీట్ యూజీ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇటీవల ప్రాథమిక కీ ని విడుదల చేసి, అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం ఎన్‌టీఏ తుది ఫలితాలను వెల్లడించింది. అభ్యర్థులు తమ స్కోర్ కార్డులను ఈమెయిల్ ద్వారా లేదా తమ వ్యక్తిగత లాగిన్ వివరాలతో అప్లికేషన్ నంబర్‌ను ఎంటర్ చేసి చూసుకోవచ్చని ఎన్‌టీఏ సూచించింది.మిగతాది 2లో...

## ప్రధాని విశాఖ పర్యటన ఖరారు

- 21న అంతర్జాతీయ యోగా డేకు హాజరు



2లో

## పశ్చిమాసియాలో ఆరని యుద్ధ జ్వాల

- ఇజ్రాయెల్, ఇరాన్ పరస్పరం భీకర దాడులు
- మరో ఇద్దరు ఇరానీ కమాండర్ల హతం
- ఇరాన్ దాడుల్లో ముగ్గురు ఇజ్రాయెలీలు మృతి
- డజన్ల సంఖ్యలో క్షతగాత్రులు
- నివాస ప్రాంతాలపై దాడులు ఆపకపోతే టెహ్రాన్ మండిపోతుందంటూ ఇజ్రాయెల్ హెచ్చరిక



2లో



## అవినీతి ఉండొద్దు

- జీరో కరెప్షన్ లక్ష్యంగా ఏపీ.. ఎవరు అవినీతికి పాల్పడినా సహించం
- ఆరోపణలు వస్తే తక్షణ విచారణ.. రుజువైతే ఆ వెంటనే చర్యలు తప్పవు
- ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణపై సమీక్షలో చంద్రబాబు స్పష్టీకరణ
- 175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు.. ఆగస్టు 15 నాటికి
- అన్ని సేవలూ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులోకి
- 10 ముఖ్య సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరించాలని సీఎం దిశానిర్దేశం
- కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై అత్యధిక శాతం ప్రజలు సంతృప్తి

## జగన్, కేసీఆర్ అవగాహనతోనే ఏపీకి తెలంగాణ నీళ్లు

- కృష్ణా జలాల వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం
- పదేళ్లలో దోచిపెట్టిన ఘనులు బిఆర్ఎస్ పాలకులు
- బనకచర్లపై మేము అప్రమత్తంగానే ఉన్నాం
- హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, జూన్ 14( జర్నలిస్ట్ వార్త):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టాలని భావిస్తున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన విమర్శలను రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఖండించారు. హరీశ్ రావు వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ఆయన కొట్టిపారేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం పూర్తి నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. "గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై మా అభ్యంతరాలను వివరిస్తూ ఈ ఏడాది జనవరి 22వ తేదీనే కేంద్ర జలశక్తి శాఖ మంత్రికి, ఆర్థిక శాఖ మంత్రికి స్వయంగా లేఖ రాశాను. ఈ ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మౌనం వహించలేదుమిగతాది 2లో...

# హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్‌కు రావాలి

**(మొదటి పేజీ తరువాయి)**

'తెలంగాణ రైజింగ్-2047' విజన్ డాక్యుమెంట్‌లో ఒక చాప్టర్‌ను సినీ పరిశ్రమకు కేటాయిస్తున్నామని తెలిపారు. దానికి తగినట్లుగా చాప్టర్‌ను రచించాలని సినీ ప్రముఖులకు సూచించారు. శనివారం రాత్రి హైటెక్స్‌లో జరిగిన 'తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డుల' ప్రదానోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. "సుమారు 14 ఏళ్ల తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఈ అవార్డుల ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దీనిని నిర్వహించాలని సినీ ప్రముఖులు, దిల్‌రాజు వంటివారు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డిరెడ్డి వెంకట్‌రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, సినీ ప్రముఖులకు నా అభినందనలు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం సినీ పరిశ్రమను గౌరవించి, మీకు అవసరమైన అన్ని వసతులను ఏర్పాటు చేయడమే కాకుండా, మిమ్మల్ని అభినందించాలన్న ఆలోచనతో ఈ అవార్డులను మళ్లీ పునఃప్రారంభించింది" అని రేవంత్ వివరించారు.తెలుగు సినీ పరిశ్రమను గుర్తించడానికి, డైరెక్టర్లను, నటులను, ఇతర కళాకారులను గుర్తించి అవార్డులు ఇవ్వాలని, ఆ అవార్డులకు నంది పేరు పెట్టాలని 60 ఏళ్ల క్రితం 1964లో ఆనాటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఆ సంప్రదాయాన్ని 14 ఏళ్ల క్రితం వరకు ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రులు కొనసాగిస్తూ వచ్చారని తెలిపారు. మొట్టమొదటి నంది ఉత్తమ నటుడి అవార్డును అక్కినేని నాగేశ్వరరావు తీసుకున్నారని, అలాంటి గొప్ప కళాకారుడికి ఆనాటి ప్రభుత్వం సముచిత గౌరవాన్ని ఇవ్వడాన్ని అందరం గుర్తు చేసుకోవాలని అన్నారు. వివిధ కారణాల వల్ల 14 ఏళ్ల క్రితం



ఆగిపోయిన ఈ కార్యక్రమాన్ని మళ్లీ కొనసాగించాలన్న ఆలోచనతో తమ ప్రభుత్వం నంది అవార్డులను 'తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డులు'గా ఇస్తోందని పేర్కొన్నారు.. ప్రముఖులంతా ఇక్కడ ఉండి, పరిశ్రమంతా ఒక్కటేనని, పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని ఆహ్వానిస్తున్నామంటూ సమయాన్ని కేటాయించడాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. గతంలో భారతీయ సినీ పరిశ్రమ అంటే బాలీవుడ్ అని చర్చించుకునేవారని, తెలుగు సినీ పరిశ్రమ అంటే చెన్నైలో ఉందని మాట్లాడుకునేవారనిఅన్నారు. కానీ, ఈనాడు భారతీయ సినీ పరిశ్రమ అంటే తెలుగు సినీ పరిశ్రమ అంటున్నారని తెలిపారు. "తెలుగు సినీ పరిశ్రమకు హైదరాబాద్ వేదిక అని మీరు నిరూపించినందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మిమ్మల్ని అభినందిస్తున్నా. సినీ పరిశ్రమకు సంబంధించి మొదటి తరమంటే అన్న నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు. రెండో తరమంటే కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజు. మూడో తరమంటే చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్, నాగార్జున. ఈ రోజు నాలుగో తరం సినీ పరిశ్రమ ఇక్కడ ఉంది. నాలుగో తరంలో పవన్ కల్యాణ్, మహేశ్‌బాబు, అల్లు అర్జున్.. ఇలా వీరి తరం ఇప్పుడు తెలుగు సినీ పరిశ్రమకు ప్రాతినిధ్యం వహిస్తోంది. విద్యార్థి దశలో నాకు పరిచయం ఉన్నవారు సినీ పరిశ్రమలో రాణిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. బన్నీ, వెంకట్, అశ్వనీదత్ అమ్మాయిలు, అల్లుడు నాగ్ అశ్విన్.. వీళ్లందరూ కాలేజ్ డేస్‌లో నాకు తెలుసు. వారందరూ రాణిస్తుండడం పట్ల అభినందిస్తున్నాను" అని రేవంత్ అన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న సందర్భంలో ఇతర రంగాల్లాగే సినీ ఇండస్ట్రీ కూడా గొప్ప పరిశ్రమగా రాణించాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచన అన్నారు. ఇటీవల జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో.. 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా అభివృద్ధి చెందేలా నడిపిస్తానని ప్రధానమంత్రి మోదీకి చెప్పానన్నారు. అది జరగాలంటే సినీ పరిశ్రమ కూడా గొప్పగా అభివృద్ధి చెందాలన్నారు. "హాలీవుడ్ అంటే అమెరికాకు, బాలీవుడ్ అంటే ముంబైకి వెళుతున్నాం. నేను దర్శకుడు రాజమౌళిని అడుగుతున్నా. ప్రపంచమే గుర్తించేలా అద్భుతమైన సినిమాలు తీయగలిగిన మీరు.. ఆ పరిశ్రమను ఈ గడ్డ మీదకు ఎందుకు తీసుకురావడం లేదు? హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ గడ్డ మీద ఉండాలి. మీకు ఏం కావాలో నాకు చెప్పండి. రాష్ట్ర ప్రభుత్వం మీకు అండగా నిలబడుతుంది. ఐటీ, ఫార్మా, డిఫెన్స్ పరిశ్రమలను ప్రోత్సహించినట్లే సినీ పరిశ్రమను కూడా ప్రోత్సహిస్తాం. ప్రణాళికను మీరు రచించండి. మా 'తెలంగాణ రైజింగ్-2047' విజన్ డాక్యుమెంట్‌లో సినీ పరిశ్రమకు ఒక చాప్టర్ ఇస్తాం. ఆ చాప్టర్‌ను రాయాల్సిన బాధ్యత ఇక్కడున్న సినీ పెద్దలందరిపై ఉంటుంది. మీకు ఏం కావాలో నాకు చెప్పండి. ఇక్కడి నుంచి 22 ఏళ్ల సమయం ఉంది. ఈ 22 ఏళ్లు క్రియాశీల రాజకీయాల్లో నేనుంటా. ఏహోదాలో ఉన్నా... మీకు అండగా నిలబడతా" అని సీఎం హామీ ఇచ్చారు.తెలంగాణకు ఎవరైనా రావొచ్చునని, వ్యాపారం చేసుకోవచ్చునని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు. ప్రపంచంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో 85 కంపెనీల ఫుట్‌ఫాల్స్ తెలంగాణలో ఉన్నాయని చెప్పారు. దేశంలోని ఏ నగరంలోనూ ఈ స్థాయిలో లేవన్నారు." బెంగళూరు, అమరావతి, ముంబై, చెన్నై, ఢిల్లీ మెట్రోపాలిటన్ సిటీలంటూ మాట్లాడుతుంటారు. వీళ్లెవరూ మాకు పోటీ కాదు. వీళ్లంతా మాకు సోదరులు. న్యూయార్క్, టోక్యో, జపాన్, దక్షిణ కొరియా, చైనాతో మా పోటీ. పరిశ్రమల విషయంలో చైనాతో, అభివృద్ధిలో దక్షిణ కొరియాతో, టెక్నాలజీలో జపాన్‌తో పోటీ పడదలచుకున్నాం.

# అవినీతి ఉండొద్దు

### 10 ముఖ్య సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరించాలని సీఎం దిశానిర్దేశం

**అమరావతి, జూన్ 14( జర్నలిస్ట్ వార్త):**'జీరో కరెప్షన్' లక్ష్యంగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఏ శాఖలో ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదని హెచ్చరించారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ప్రధానంగా దృష్టి పెట్టి విచారణ జరపాలని, అవినీతి రుజువైతే తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి.. వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై వ్యక్తమైన అభిప్రాయాలపై శనివారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంపై అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైనట్టు ఐవీఆర్‌ఎస్, సీఎస్‌డీఎస్ అభిప్రాయ సేకరణలో వెల్లడైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడిటింగ్ జరపాలని, సమస్యలు ఉన్న చోట సంతృప్తి పెంచేలా చూడాలని చంద్రబాబు ఆదేశించారు. సంక్షేమం, ఉద్యోగాల కల్పన, రహదారులు వంటి 10 ముఖ్యమైన ప్రజా సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చి.. వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ వివరాలతో పాటు పెట్టుబడుల రాక, నైపుణ్య శిక్షణతో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో తెలియజేయాలని ఆదేశించారు. 175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు ఆగస్టు 15 కల్లా అన్ని సేవలను వాట్సాప్ గవర్నెన్స్ (మన మిత్ర) ద్వారా అందించాలని తెలిపారు. మరోవైపు దివ్యాంగులు, వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటికి తీసుకువెళ్లి అందించే ప్రక్రియ మరింత మెరుగ్గా జరిగేలా ఆలోచన చేయాలని అధికారులను ఆదేశించారు. చౌకధరల దుకాణాలను పెంచడం, నగదు లేదంటే కూపన్లు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలపై లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవాలంటూ సీఎం దిశానిర్దేశం చేశారు. ఉచిత ఇసుక విధానం అమలులో ఇసుక లేని చోట్ల సంతృప్తి, ఇసుక ఉన్న చోట అసంతృప్తి ఉండటంపై ప్రాంతాల వారీగా అధ్యయనం చేయాలని చెప్పారు

# విమాన ప్రమాద ఘటనపై ఐదుగురితో కమిటీ

**(మొదటి పేజీ తరువాయి)**

గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సంయుక్తంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే మంటలార్పి.. మృతదేహాలను అక్కడి నుంచి తరలించాం. దుర్ఘటనపై విచారణకు తక్షణమే ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే మరికొంత మంది సభ్యులనూ బృందంలో చేరుస్తాం. శుక్రవారం సాయంత్రం ఘటనాస్థలిలో బ్లాక్స్‌బాక్స్ దొరికింది. దానిని విశ్లేషించిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుందని అన్నారు. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. ఆ బాధ నాక్కూడా తెలుసు. హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారు. నిపుణుల విచారణ పూర్తయ్యాక తగిన సమయంలో మీడియాకు సమాచారమిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని భావిస్తున్నాం. అంతేకాకుండా బోయింగ్ 787 సిరీస్‌ను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. విమాన ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గడిచిన రెండు రోజులు భారంగా గడిచిందని.. ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఆ కుటు-ంబం అనుభవించే బాధ తనకు ప్రత్యేకంగా తెలుసన్నారు. విమాన ప్రమాదం జరిగిన వెంటనే నేను సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టాం. ప్రమాదం స్థలాన్ని పరిశీలించాను. గుజరాత్ ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టింది. పౌర విమానయాన శాఖ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుందన్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెడికల్, ఫోరెన్సిక్, టీమ్‌లతో పాటు ఐదుగురితో ఏఐబీ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. బ్లాక్ బాక్స్‌ను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నామని... అందులో ఉన్న సమాచారం కీలకంగా మారనుందని తెలిపారు. బ్లాక్ బాక్స్‌లో ఉన్న సమాచారం రానున్న రోజుల్లో కీలకమని చెప్పుకొచ్చారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి చైర్మన్ నేతృత్వంలో కమిటీ- వేసినట్లు- తెలిపారు. హోంశాఖ కార్యదర్శి, సివిల్ ఏవియేషన్ సెక్రటరీ, గుజరాత్ అధికారులు, పోలీసు కమిషనర్ అహ్మదాబాద్, స్పెషల్ డైరెక్టర్ ఐబీని ఈ కమిటీలో నియమించినట్లు చెప్పారు. విమానాశ్రయం నుంచి 2 కి.మీ దూరం వెళ్లిన తర్వాత.. 650 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడే విమానం కూలిపోయినట్లు- పౌరవిమానయాన శాఖ కార్యదర్శి తెలిపారు. అహ్మదాబాద్ ఏటీసీకి పైలట్ మేడే కాల్ ఇచ్చారు. విమాన సిబ్బందిని ఏటీసీ సంప్రదించినా స్పందన రాలేదు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయబృందాలు ఘటనాస్థలికి చేరాయి. రెండు గంటల్లో ఉన్నతాధికారుల బృందమంతా ఘటనాస్థలికి చేరుకుంది. గుజరాత్ ప్రభుత్వం తక్షణమే స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించింది.సాయంత్రం 6 గంటలయ్యేసరికి అగ్నిమాపక శాఖ మంటలార్పేసింది. ఎస్‌వోపీ ప్రకారం.. తక్షణమే విచారణకు ఆదేశాలు ఇచ్చాం అని ఆయన వివరించారు. అహ్మదాబాద్‌లో ఈనెల 12న జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటన యవత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రమాదంలో మొత్తం 241 మంది ప్రాణాలు కోల్పోగా.. ఒక్కరు మాత్రం మృత్యుంజయుడిగా నిలిచాడు.

# జగన్, కేసీఆర్ అవగాహనతోనే ఏపీకి తెలంగాణ నీళ్లు

**(మొదటి పేజీ తరువాయి)**

, చట్టపరంగానే మా పోరాటాన్ని కొనసాగిస్తున్నాం" అని ఆయన వివరించారు.
తెలంగాణ నదీ జలాల హక్కులకు గత బీఆర్‌ఎస్ ప్రభుత్వమే తీవ్ర నష్టం కలిగించిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. "కృష్ణా నదిలో తెలంగాణ వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేసి రాష్ట్రానికి అన్యాయం చేసింది బీఆర్‌ఎస్ కాదా? వారి హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి ఏపీకి నీటిని తరలించారు. అప్పుడు రాయలసీమ ఎత్తిపోతల పథకంపై అపెక్స్ కౌన్సిల్‌ను ఎందుకు సంప్రదించలేదు?" అని ఆయన ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్ రోజూ మూడు టీఎంసీల నీటిని తరలిస్తుంటే నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కేవలం ప్రేక్షకపాత్ర పోషించారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. "జగన్, కేసీఆర్ మధ్య ఉన్న అవగాహనతోనే తెలంగాణకు రావాల్సిన నీటిని ఏపీకి దోచిపెట్టారు" అని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. హరీశ్‌రావు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

## నీట్ యూజీ-2025 ఫలితాలు విడుదల...

**(మొదటి పేజీ తరువాయి)**

ఈసారి ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. తెలంగాణ నుంచి ఏకంగా 41,584 మంది విద్యార్థులు నీట్‌లో అర్హత సాధించగా, ఆంధ్రప్రదేశ్ నుంచి 36,776 మంది ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణకు చెందిన కాకర్ల జీవన్ సాయికుమార్ జాతీయ స్థాయిలో 18వ ర్యాంకును కైవసం చేసుకోగా, షణ్ముఖ నిషాంత్ 37వ ర్యాంకు, మంగరి వరుణ్ 46వ ర్యాంకు, యంద్రపాటి షణ్ముఖ్ 48వ ర్యాంకు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ నుంచి దర్బా కార్తీక్‌రామ్ 19వ ర్యాంకు, కొడవటి మోహిత్ శ్రీరామ్ 56వ ర్యాంకు సాధించి ప్రతిభ కనబరిచారు.దేశంలోని వివిధ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్‌ఎంఎస్ వంటి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షకు దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు.

## రైతులను పరామర్శించేందుకు వెళుతుంటే రాళ్ల దాడా..?: జగన్

**(మొదటి పేజీ తరువాయి)**

తన పర్యటనకు సంఘీభావంగా దాదాపు 40 వేల మంది రైతులు, ప్రజలు తరలి వచ్చారని జగన్ తెలిపారు. అయితే, తాము వెళ్తున్న మార్గంలో 40 మంది టీడీపీ కార్యకర్తలను పెట్టి, వారితో రాళు విసిరి గలాటా చేయించారని ఆరోపించారు. ఈ రాళ్ల దాడి వెనకున్న పన్నాగాన్ని అర్థం చేసుకున్న ప్రజలు, రైతులు అత్యంత సంయమనంతో వ్యవహరించారని చెప్పారు. రాళ్ల దెబ్బలు తిన్న వైసీపీ కార్యకర్తలు, రైతులపైనే పోలీసు కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.
రైతుల సమస్యలను పట్టించుకోకుండా, తిరిగి వారిపైనే ఎదురు కేసులు పెట్టడం మీకు మాత్రమే చెల్లుతుంది అంటూ జగన్ ట్వీట్ చేశారు. ఆ నలభై మంది టీడీపీ కార్యకర్తలపై అక్కడున్న 40 వేల మంది ప్రజలు తిరగబడి ఉంటే ఏం జరిగి ఉండేదని జగన్ ప్రశ్నించారు. రైతుల సమస్యలను పరిష్కరించాలి, అన్యాయాన్ని సరిదిద్దాలని కోరితే తానేదో విషయాన్ని డైవర్ట్ చేయడానికి ప్రయత్నిస్తున్నానని ఆరోపించడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు.

## ప్రధాని విశాఖ పర్యటన ఖరారు

**విశాఖపట్నం,జూన్ 14( జర్నలిస్ట్ వార్త):**ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖ పర్యటన ఖరారైంది. ఈనెల 21న విశాఖలో ఏర్పాటు- చేసిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మోదీ పాల్గొననున్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. 20న సాయంత్రం భువనేశ్వర్ నుంచి ప్రధాని విశాఖ చేరుకుని తూర్పునౌకాదళం అతిథి గృహంలో బస చేస్తారు. 21న ఉదయం 6:30 నుంచి 7:45 గంటల వరకు విశాఖ సాగరతీరంలోని ఆర్కే బీచ్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొంటారు. అదే రోజు ఉదయం 11:50 గంటలకు విశాఖ నుంచి ఢిల్లీ బయలుదేరతారు. ఈ నెల 21న విశాఖలో ప్రపంచ యోగా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లు- చురుగ్గా జరుగుతున్నాయి. ప్రధానితోపాటు- 5 లక్షలు మంది యోగా చేసేలా ఏర్పాట్లు- చేస్తున్నారు. ప్రతి వెయ్యి మందికి ఒక బ్లాక్ ఏర్పాటు- చేసి, ఒక యోగా -ట్రైనర్‌ను అందుబాటు-లో ఉంచేలా ప్రణాళిక రూపొందించారు. ఇందుకోసం ఆంధ్రా వర్సిటీ-, కేంద్ర ఆయుష్ విభాగాలతో పాటు రాష్ట్ర క్రీడా సంస్థ నిపుణులు విశాఖలో శిక్షణ ఇస్తున్నారు.

# పశ్చిమాసియాలో ఆరని యుద్ధ జ్వాల

**జూన్ 14( జర్నలిస్ట్ వార్త):**
టెహ్రాన్: ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య కొనసాగుతున్న యుద్ధంతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నె లకొన్నాయి. తాజాగా శనివారం ఇజ్రాయెల్ మరోసారి జరిపిన క్షిపణిదాడుల్లో ఇరాన్ మరో ఇద్దరు కీలక అధికారులను కోల్పోయింది. స్థానిక మీడియా ఈ మేరకు వివరాలు తెలియజేసింది. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెం దిన సాయుధ దళాల జనరల్ స్టాఫ్ నిఘా డిప్యూటీ జనరల్ ఘోలామ్రేజా మెహ్రాబీ, ఆపరేషన్ డిప్యూటీ జనరల్ మెహదీ రబ్బానీలు మృతి చెందినట్లు స్థానిక మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై ఇంకా అధికారికంగాఎలాంటి ప్రకటనా రాలేదు. కాగా శుక్రవారం రాత్రి ఇజ్రాయెల్ ఇరాన్ సుప్రీం కమాండర్ అయతుల్లా అల్‌ఖమేనీ నివాసం సమీపంలోను వైమానిక దాడులు జరిపినట్లు తెలుస్తోంది.
దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్నా యి. ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరుతో ఇజ్రాయెల్ గురువారం రాత్రినుంచి ఇరాన్‌లోని అణు స్థావరాలపై దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ దాడుల్లో ఇరానియన్ రెల్యూషనరీ గార్డ్ కోర్ చీఫ్ మేజర్ జనరల్ హొస్సేన్ సలామీ, సైనిక దళాల పర్యవేక్షకుడు జనరల్ మహమ్మద్ బాఘేరి,దేశ క్షిపణి కార్యక్రమఅధిపతి జనరల్ అమీర్ అలీ హాజీ జాదేతో పాటుగా పలువురు అణు శాస్త్రవేత్తలు మృతి చెందారు. మరో వైపు ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పై ప్రతీకార దాడులకు దిగింది. శనివారం తెల్లవారుజామున పెద్ద ఎత్తున జరిపిన క్షిపణి దాడుల్లో కనీసం ముగ్గురు ఇజ్రాయెలీలు మృతిచెందగా డజన్ల సంఖ్యలో గాయపడినట్లు తెలుస్తోంది. కాగా గత రెండు రోజులుగా ఇరాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 78 మంది మృతి చెందగా, 320మందికి పైగా గాయపడినట్లు తెలుస్తోంది. ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌పై భారీ



సంఖ్యలో డ్రోన్లు, వందల సంఖ్యలో క్షిపణులు ప్రయోగించింది.

ఈ దాడులతో ఇరాన్ రాజధాని టెల్ అవివ్, జెరూసలెం నగరాలపై ఆకాశమంతా మంటల వెలుగులు నిండుకోగా, దిగువన నివాస భవనాలను వణికి పోయాయి. దీంతో ఇప్పటికే గాజా ప్రాంతంలో ఇజ్రాయెల్ హమాస్ యుద్ధంతో భయంతో బిక్కచచ్చిపోయిన పౌరులను గంటలపాటు సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవలసిందిగా ఇజ్రాయెల్ మిలిటరీ అభ్యర్థించింది. కాగా శనివారం ఇజ్రాయెల్ మరోసారి ఇరాన్ రాజధాని టెహ్రాన్ సహా పలు ప్రాంతాలపై బాబంబుల వర్షం కురిపించింది. అణు, మిలిటరీ స్థావరాలు సహా 200కు పైగా లక్షాలపై బాంబుల వర్షం కురిపించింది. ఇస్ఫహాన్ అణు కేంద్రంపై దాడి చేసినట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. ఇజ్రాయెల్ దాడుల్లో ఫోర్డో అణు కేంద్రం పరిమితంగా దెబ్బతిన్నదని ఇరాన్ సైతం ధ్రువీకరించినట్లు 'ఇర్నా' వార్తాసంస్థ తెలిపింది.

ఇజ్రాయెల్ అంతర్జాతీయ ఏర్‌పోర్టు మూసివేత
ఇదిలా ఉండగా ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య దాడులు రోజురోజుకు తీవ్రమవుతున్న నేపథ్యంలో టెల్ అవివ్ సమీపంలోని బెన్ గురియన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తదుపరి ఉత్తర్వుల దాకా మూసి ఉంచుతున్న ఎయిర్‌పోర్టు అధికారులు వెల్లడించారు. అయితే లెబనాన్, జోర్డాన్ తదితర గల్ఫ్ దేశాలు మాత్రం శనివారం తమ గగనతలాలను తిరిగి తెరుస్తున్నట్లు ప్రకటించాయి.

**ఇరాన్‌లోని భారతీయ ఎంబసీ సూచనలు**

ఇరాన్ ఇజ్రాయెల్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్‌లోని భారత దౌత్యకార్యాలయం ఇరాన్‌లోని భారతీయులకు అత్యవసరంగా సంప్రదించేందుకు ఫోన్ నంబర్లతో కూడిన వివరాలను జారీ చేసింది. అంతేకాకుండా అనవసరంగా తిరగొద్దని, సేఫ్టీ ప్రోటోకాల్స్‌ను పాలించాలని సలహా ఇచ్చింది. అత్యవసరమయితే సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు ం 98 9128 109 115, ం98 9128109 109లను ఎంబసీ శుక్రవారం ఎక్స్‌లో ఉంచిన పోస్టులో తెలిపింది.

# రాజి మార్గమే రాజా మార్గం

## సబ్ జడ్జి వరుధిని



**నర్సంపేట/జూన్14(జర్నలిస్ట్ వార్త):**రాజి మార్గమే రాజా మార్గంమనితాలూకా లీగల్ సర్వీస్ అతారిటి ఛైర్మన్,సబ్ జడ్జి వరుధిని అన్నారు. శనివారం నర్సంపేట కోర్టు లో లోక్ అదాలత్ నిర్వహించారు. లోక్ అదాలత్ లో. తాలూకా లీగల్ సర్వీస్ అతారిటి ఛైర్మన్,సబ్ జడ్జి వరుధిని. మాట్లాడుతూ రాజి పడదగిన కేసులలో రాజి పడటం ద్వార కేసుల నుండి పరిష్కారం పొందవచ్చు అని లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిర్వహించిన లోక్ అదాలత్ లో క్రిమినల్ కేసులు. 42 రాజి పడ్డారు. ఎక్సైజ్ కేసులు: 04 లలో 20 వేలు ఫైన్ కట్టారు. లిబ్యాంకు పి ల్ సి కేసులు:15 లక్షలలో 6,69,086/- రూపాయలకు సీటిల్ మెంట్ అయ్యారు. ఎస్ టి సి లు:3288 కేసుల్లో 8,43,050/బి ఫైన్ కట్టారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి బోఇడివల్లి వెంకట చెందర్ ,సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ లక్ష్మీ నారాయణ, ఏ పి పి ,ఏసీపీ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడిదెల సంజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి, లోక్ అదాలత్ మెంబర్ మోటురి రవి,లీగల్ సర్వీస్ అతారిటి న్యాయవాది దొంతి సాంబయ్య,న్యాయవాదులు తండ సారంగపాణి,రహీముద్దీన్,కొమ్ము రమేష్ యాదవ్,పుట్టపాక రవి,అంబటి రాజ్ కుమార్,పొనుగోటీ అజయ్,బొడ్డుపెల్లి అజయ్,కందకట్ల వీరష్,పండుగ శ్రీనివాస్,అన్నీ పోలిక్ స్టేషన్ ల. ఎస్సై లు,బ్యాంక్ అధికారులు,కోర్టు సిబ్బంది, పోలీస్ లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన షెడ్లు ఏర్పాటు పనులను ను పరిశీలించిన. డాక్టర్ మట్టా దయానంద్



**సత్తుపల్లి/జూన్14(జర్నలిస్టు వార్త):** సత్తుపల్లి నియోజకవర్గం సత్తుపల్లి పట్టణం లో సత్తుపల్లి ప్రభుత్వ జెవిఆర్ డిగ్రీ కాలేజీ లో నూతన షెడ్ లు నిర్మాణం కొరకు,డిగ్రీ కాలేజీ భవన అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించటానికి జెవిఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ తో, ప్రభుత్వ అధికారులు తో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పరిశీలించారు.అనంతరం జె వి ఆర్ డిగ్రీ కాలేజీ క్రీడా ప్రాంగణం ను పరిశీలించి, క్రికెట్ క్రీడాకారులు నుండి పలు సూచనలు తీసుకున్నారు.. జేవీఆర్ డిగ్రీ కాలేజీ లో క్రీడాకారులకు ఇండోర్, ఔట్ డోర్ గేమ్స్ ఏర్పాటు చేస్తాము అని హామీ ఇచ్చారు.అంతే కాకుండా ఈ జె వి ఆర్ కాలేజీ ప్రాంగణంలో లో ఉదయం, సాయంత్రం పూట ఎంతో మంది వాకింగ్ కు వస్తుంటారు అని వారి కోసం కూడా ఆహ్లాదకరమైన,వాతావరణం ఉండేలా చూస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పలువురు క్రీడాకారులు, డిగ్రీ కళాశాల సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పాలేరు నియోజకవర్గ ముఖ్యనాయకులతో

# మంత్రి పొంగులేటి సమావేశం

**ఖమ్మంబ్యూరో/జూన్14జర్నలిస్ట్ వార్త):**



తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈనెల 15న ఆదివారం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా ఉదయం 09.30గంటల నుంచి మధ్యాహ్నం 02.00గంటల వరకు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో వేరువేరుగా సమావేశమవుతారని తెలిపారు. కావున ఆయా మండలాలకు చెందిన ముఖ్యులంతా సకాలంలో హాజరు కావాల్సిందిగా కోరారు. సమావేశం అనంతరం సాయంత్రం 04.30గంటల నుంచి తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు, రాజారం, సోలిపురం, కాకరవాయి గ్రామాల్లో పర్యటించి బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. కావున మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను జయప్రదం చేయాలన్నారు.

# విమాన ప్రమాదాలు -అప్రమత్తం

## అంతర్గత ఆడిటింగ్‌లు..ప్రత్యేక తనిఖీలుఎయిరిండియా బోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ,**జూన్ 14( జర్నలిస్ట్ వార్త):**గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై యావత్ ప్రపంచం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎయిరిండియా బోర్డు అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. తమ అన్ని విమానాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు- సంబంధిత వర్గాలు వెల్లడించాయి. విమాన ప్రమాదంలో 274 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో అంతర్గత ఆడిట్ నిర్వహించాలని ఎయిరిండియా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. విమానాల కండీషన్, వాటి నిర్వహణ పద్ధతులు, ఇలా వివిధ శాఖలపై సమీక్ష కూడా చేయించడంపై ఎయిరిండియా ఛైర్మన్, సీఈవో సిద్ధమయ్యారు. భద్రతా ఆడిట్ నిర్వహణకు ఎయిరిండియా బోర్డును ఆదేశించారని తెలుస్తోంది. అంతేకాకుండా ఈ ఘటనపై మరో విచారణ చేపట్టనుంది. ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచడం, వారిని సమగ్ర శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించడంపై దృష్టి పెట్టింది. విమాన ప్రమాదంపై అన్ని దర్యాప్తు సంస్థలకు సహకరిస్తామని ఎయిరిండియా పేర్కొంది. కాగా.. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం ఇటీవల కూలిపోయిన సంగతి తెలిసిందే. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ప్రమాదంలో 274 మంది మృతి చెందారు. అయితే.. ఈ ప్రమాదంపై స్వయంగా దర్యాప్తు చేపట్టేందుకు ఎయిరిండియా సిద్ధమైంది. ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర తనిఖీలు చేపడుతోంది.

# రైతులకు వెంటనే రైతు బరోసా డబ్బులు ఇవ్వాలి

**నర్సంపేట జూన్ 14( జర్నలిస్ట్ వార్త):**



గత సీజన్ లో రైతు భరోసా ఇవ్వని రైతులకు వెంటనే రైతు బరోసా డబ్బులు ఇవ్వాలని . బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. శనివారం నర్సంపేట రూరల్ బి.ఆర్ స్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో. బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ గత ఎండాకాలం సీజన్ లో రైతులకు రైతు భరోసా కేవలం 3 ఎకరాల లోపు ఉన్న రైతులకు కొందరికి మాత్రమే రైతు భరోసా వేశారని ఇప్పుడు వానాకాలం సీజన్ మొదలు అవుతుంది అని గతంలో రైతు భరోసా ఇవ్వని రైతులకు రైతు భరోసా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయం లో రైతు బందును సమయానికి రైతుల ఖాతా లో వేసి రైతులకు అదుకున్నారని నేటి ముఖ్యమంత్రి ఒక సీజన్ రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేశాడని అదేవిదంగా గత సీజన్ లో కొంత మంది రైతులకు వేసి చాల మంది రైతులకు రైతు భరోసా ఇవ్వలేదని అట్టి ఆరోపించారు.ఎలాంటి అంక్షలు లేకుండా రైతు భరోసా బాకి ఉన్న రైతులకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు,మోతే జై పాల్ రెడ్డి,మోతే పద్మ నాభ రెడ్డి,కోమల్ల గోపాల్ రెడ్డి,బండారి రమేష్,మోటూరి రవి,కోడారి రవి,తాల్లపెల్లి రాం ప్రసాద్,భూక్య వీరన్న,కడారి కుమారస్వామి,కందుల రాజిరెడ్డి లకిడే రాజేశ్వరరావు పెద్ది శ్రీనివాస్ రెడ్డి,వళ్ళల కర్ణకార్,చిన్నపెల్లి నరసింహం,అల్లి రవి,పత్రీ కుమారస్వామి,మంచిక దేవేందర్,మర్ద నవీన్,సంగెం శ్రీకాంత్,చిప్ప రాజు తదితరులు ఉన్నారు.

# మహిళలు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**నర్సంపేట/జూన్14(జర్నలిస్ట్ వార్త):** మహిళలు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సబ్ ఇన్స్పెక్టర్ అరుణ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ కోరే రమేష్ అన్నారు. ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్ వారి సహకారంతో ప్రతిభా స్వచ్ఛంద సంస్థ నర్సంపేట వారి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత మగ్గం శిక్షణ,టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం శనివారం సంస్థ డైరెక్టర్సి.స్టర్ సహాయ. అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సబ్ ఇన్స్పెక్టర్ అరుణ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ కోరే రమేష్ మాట్లాడుతూ సమాజంలో పేదరికం నిర్మూలించడానికి ముఖ్యంగా గృహింస, బాల్య వివాహాలు బాలల అక్రమ రవాణా నిర్మూలించడానికి వారికి ఉపాధి మార్గాలు అనేవి చాలా ముఖ్యమని కావున ఉపాధి మార్గాలను ఎంచుకునే రీతిగా శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా మంచిదన్నారు. మహిళలందరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని



కుటుంబ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా ఏదైనా సమస్య ఎదురైతే తప్పనిసరిగా పోలీస్ సేవలు మరియు ఇటువంటి స్వచ్ఛంద సంస్థల సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలుపడం జరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు ఆర్థిక అభివృద్ధి సాధించడానికి బ్యాంకుల ద్వారా అమలుపరుస్తున్న స్కీములను సద్వినియోగం చేసుకొని ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్సి.సిస్టర్ సహాయ.మాట్లాడుతూ సంస్థ మహిళల అభ్యున్నతి కొరకు బాలల సంరక్షణ కొరకు పనిచేస్తుందని కావున దానిలో భాగంగానే మహిళలకు ఉపాధి శిక్షణలు ప్రోత్సహించడానికి మగ్గం, టైలరింగ్ ,బ్యూటీషియన్ లాంటి ట్రైనింగ్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు ఈ సందర్భంలో శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న మహిళలకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్ పంపిన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బత్తుల కరుణ, ఎర్ర శ్రీ శాంత్ మేనేజర్ . అజయ్ కుమార్. సంస్థ యూత్ అంబాసిడర్స్ దోమ మధుమతి, భౌగోచి దేవిక బొడ్డు అమర్నాథ్, ప్రతిభ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గిరిగాని సుదర్శన్ గౌడ్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి.బెజ్జంకి ప్రభాకర్ ట్రెట్నర్లు శ్వేతా సంధ్య తో పాటు సుమారు వందమంది మహిళలు పాల్గొన్నారు.

# కష్టాల నుంచి విముక్తి కలిగించేది మార్క్సిజం మాత్రమే

## - సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు

**తల్లాడ/జూన్14(జర్నలిస్ట్ వార్త):**

కష్టాల నుంచి విముక్తి కలిగించేది మార్క్సిజం మాత్రమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు, శనివారం తల్లాడ మండల పరిధిలోని కురనవల్లి ఫంక్షన్ హాల్ లో సత్తుపల్లి డివిజన్ రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభించి మాట్లాడుతూ, కార్మిక వర్గ దృక్పథంతో సిపిఎం పనిచేస్తుందన్నారు మార్క్సిజం లేని నిజం సిద్ధాంతాలతో సిపిఎం పనిచేస్తుందని ప్రపంచవ్యాప్తంగా చైనా సోషలిస్ట్ వ్యవస్థ బలమైన ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందిందన్నారు, సిపిఎం శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రజలతో నిత్యం సంబంధాలతో కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు కమ్యూనిస్టు కార్యకర్తలు నీళ్లల్లో చేపల ప్రజలతో నిత్యం కలిసి ఉండాలన్నారు జనతా ప్రజాస్వామ్యక విప్లవం సాధించడానికి సిపిఎం శ్రేణులు పనిచేయాలన్నారు క్షేత్రస్థాయిలో శాఖ పార్టీకి గుండెకాయ లాంటిది అన్నారు పోరాటాలు చేయకుండా ఏమి సాధించలేం అన్నారు వర్గ పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం అవుతాయని తెలిపారు బిజెపి మతతత్వ విధానాలను ఎదుర్కొనేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుల్లా పని చేయాలన్నారు శాఖ అనేది ప్రాథమిక పాఠశాల లాంటిది అన్నారు అది బలంగా ఉంటేనే పార్టీ



బలంగా తయారవుతుంది అన్నారు ప్రజా సంఘాలను బలోపేతం చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ ప్రజాపునాధిని పెంచుకోవాలన్నారు, కేంద్ర ప్రభుత్వం మతతత్వ పోకడలతో అబ్బం గడుపుకోవాలని చూస్తుందని దానిని నిలువరించాల్సిన అవసరం ఉందన్నారు, హామీలతో పాలకులు ప్రజలను మోసం చేస్తున్నారన్నారు ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసిన పాలకుల మెడలు వచ్చేందుకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు ఆందోళన లకుసిద్ధం కావాలన్నారు, పార్టీ కార్యకర్తలు ఒక మిలిటెంట్ కార్యకర్తగా పనిచేయాలన్నారు , ప్రిన్సిపాల్ గా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి వ్యవహరించారు, రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు చలమాల విటల్ మారంపూడి పాండురంగారావు అయినాల రామలింగేశ్వరరావు తన్నీరు కృష్ణఅర్జునరావు కోల్కపోవు సర్వేశ్వరరావు పాల్గొన్నారు, సాయంత్రం రాజకీయాలు వాటి ఆవశ్యకతపై జన విజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు మల్లెంపాటి వీరభద్రరావు క్లాస్ తీసుకున్నారు,

క్యూబా సంఘీభావనిది సేకరణ, 13250, సిపిఎం జిల్లా కార్యదర్శికి సిపిఎం శ్రేణులు అందజేశారు.ఈ కార్యక్రమంలొ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర చిట్ ఫండ్స్ మోసంపై

# బాధితుల ఆందోళన

**హనుమకొండ/జూన్14(జర్నలిస్ట్ వార్త):**

హనుమకొండ బాలసముద్రంప్రాంతంలోని ప్రముఖ ప్రైవేట్ చిట్స్ సంస్థ అక్షర చిట్స్ పై మోసపూరిత ఆరోపణలతో శనివారం ఉదయం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. చిట్టీల పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేసుకుని ఆ తర్వాత డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తున్న యాజమాన్యం తీరుపై బాధితులు తీవ్ర ఆగ్రహంతో ఆందోళనకు దిగారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. సంస్థ మొదట్లో బాగా నడుపుతూ ప్రజల్లో నమ్మకాన్ని పెంచిందని, నెలల తరబడి చిట్టీలు వేయించుకున్నప్పటికీ చివరికి డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్కరికి రూ.50 వేల నుంచి రూ.2 లక్షల దాకా డబ్బులు రావాల్సి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా మాకు న్యాయం కావాలి, మా డబ్బులు ఇవ్వాలని, అక్షర చిట్స్ యాజమాన్యాన్ని అరెస్ట్ చేయాలి అంటూ నినాదాలు చేస్తూ బాధితులు సంస్థ కార్యాలయం




ఎదుట బైఠాయించారు. ఇప్పటికే పోలీసులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. బాధితుల్లో పెద్దలు, మహిళలు, ఉద్యోగులు, చిన్న వ్యాపారస్తులు ఎక్కువగా ఉన్నారు. ఆందోళన తీవ్రంగా మారుతుండటంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపు చేసేందుకు యత్నించారు. అయితే బాధితులు వారిని నిలదీయడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. మేము నష్ట పోయిన డబ్బులకు న్యాయం అడుగుతున్నాం, మీరు మాత్రం మమ్మల్నే ప్రశ్నిస్తున్నారు అంటూ బాధితులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితుల అనుమానాలు నిజం అవుతున్నట్లుగానే కార్యాలయం మూతపడిన పరిస్థితిలో పలుమార్లు యాజమాన్యాన్ని సంప్రదించేందుకు ప్రయత్నించినా స్పందన లేదని వారు చెబుతున్నారు.

### పౌర సంఘాలు, నాయకుల సంఘీభావం

ఈ ఘటనపై స్పందించిన కొంతమంది పౌర సంఘాలు,సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు బాధితులకు మద్దతుగా నిలిచారు. తక్షణం విచారణ ప్రారంభించి బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రమాణాలు లేని ప్రైవేట్ చిట్స్ సంస్థల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి సరైన ఆధారాలు లేకుండా డబ్బులు పెట్టే ముందు చట్టబద్ధంగా నమోదు అయిన సంస్థలనే ఆశ్రయించాలని పలువురు నాయకులు ప్రజలను హెచ్చరించారు.

# ఈఫార్ములా కార్ పై విచారణ కక్ష్యసాధింపు చర్యలే.

## మాజీఎల్ఎ డా.టి రాజయ్య,

**వేలేరు/జూన్14(జర్నలిస్ట్ వార్త)**
తెలంగాణ రాష్ట్రప్రజలను తప్పుదోవ పట్టించడంకోసమే విచారణల పేరుతో రాష్ట్రముఖ్యమంత్రి ఎ రేవంత్రెడ్డి డైవర్టు పాలిక్స్ చేస్తున్నాడని తెలంగాణ తొలిఉపముఖ్యంత్రి డా.టి రాజయ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇట్టబోయిన భూపతిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅథిధిగా హాజరై మాట్లాడారు. ఈఫార్ములా ఈకార్ అంశంపై జరుగుతున్న పరిణామలపై తీవ్రంగా ఖండించారు. ఈవిచారణ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కెటిఆర్ పై సిఎం రేవంత్రెడ్డి కక్ష్యసాధింపు చర్యలే అనివాఖ్యానిస్తూ



ఈఫార్ములా ఈకార్ రేసింగ్ ద్వారా రాష్ట్రానికి వేల కోట్లరూపాయల పెట్టుబడులు ఆకర్షితమయ్యాయని. అమర్ రాజు బ్యాటరీలు లాంటి సంస్థలు కూడా తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని. ఈ ఈవెంట్ ద్వారా తెలంగాణ ఖ్యాతి అంతర్జాతీయంగా విస్తరించింది కాని ఇప్పుడు ఇప్పుడు అప్రయోజనాన్ని తుంచేలా తప్పుడు కోణంలో విచారణ జరుపడం బాధాకరం మరోవైపు సిఎం రేవంత్ రెడ్డి ఇటీవల కోట్లాది రూపాయలు ఖర్చుచేసి నిర్వహించిన అందాల పోటీల వల్ల రాష్ట్రానికి ఏంప్రయోజనం జరిగిందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని పైగా ఈఈవెంట్ సంధర్భంగా జరిగిన అసభ్యకర సంఘటనల వలన తెలంగాణ పరువు ప్రపంచ వ్యాప్తంగా నశించిపోయిందని ఆయన సన్నిహితులు మహిళలతో ప్రవర్తించిన తీరుపై ఇప్పటికీ సమాధానం లేదు అని ఎంఎల్ఏ మండిపడ్డారు. రేవంత్రెడ్డి నువ్వెన్ని కుట్రలు చేసినా బిఆర్ఎస్పార్టీ కానీ, కెసిఆర్ ఏమాత్రం భయపడరు. మేము ప్రజలపక్షాన నిలబడి ప్రతిపక్షంగా నిరంతరం పోరాడుతూనే ఉంటామని రేవంత్ మీరు ఇప్పటికైనా డైవద్దు పాలిక్స్ మానేసి రాష్ట్ర అభివృద్ధికి, ప్రజాసంక్షేమంవైపు దృష్టి సారించాలని అన్నారు ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కార్యచరణతో ముందుకు సాగాలి

## - ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ







**మోత్కూరు/జూన్14(జర్నలిస్ట్ వార్త):**
ఉద్యమ కార్యచరణతో ముందుకు సాగాలని ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు అడ్డ గూడూరు మండలాల సమావేశానికి సభాధ్యక్షులుగా కూరెళ్ల శ్రీరాములు మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా బిర్రు మహేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి భువనగిరి జిల్లా ఇన్చార్జి హాజరై మాట్లాడుతూ సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతల లేని నూతన సమాజ నిర్మాణం కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని అన్నారు.మాదిగ సమాజానికి దక్కవలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగుల వృద్దులు వితంతువుల కోసం పోరాడి వారికి పెన్షన్లు సాధించడం జరిగింది.గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత ఆపరేషన్లు, ఆరోగ్యశ్రీ పథకం, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళ భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, తెల్ల రేషన్ కార్డు ప్రజలకు 6 కిలోల బియ్యం పెంపు మొదలగు ఫలితాలను ఎమ్మార్పీఎస్ సాధించిందని అన్నారు. ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం చేసినవి కావని , అన్ని వర్గాల సంక్షేమం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమాలని అన్నారు.కాబట్టి సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని అన్నారు.మాదిగల కోసం ముప్పై ఏళ్లుగా జరిగిన రాజీలేని పోరాటం విజయవంతమై తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. ఈ విజయానికి కారణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమేనని అన్నారు దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు పుట్టినప్పటికీ లక్ష్యం సాధించేవరకు ఏ ఉద్యమాలు నిలబడలేకపోయాయి కానీ ఎమ్మార్పీఎస్ మాత్రమే సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని దానికి సమాజం ఇచ్చిన సహకారమే ప్రధాన కారణమని అన్నారు కనుక సమాజానికి కృతజ్ఞతగా భవిష్యత్తు ఉద్యమ కార్యచరణతో ముందుకు సాగుతామని అన్నారు ఈ నేపాధ్యంలో జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని మాదిగలకు మాదిగ ఉప కులాలకు అన్ని వర్గాల ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సూరారపు రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ అడ్డ గూడూరు మండలం అధ్యక్షులు గజ్జల్లి వినోద్ మాదిగ ఎమ్మార్పీఎస్ మోత్కూర్ టౌన్ అధ్యక్షులు సతీష్ మాదిగ అడ్డగూడూరు మండల అధికార ప్రతినిధి నరేష్ మాదిగ అడ్డగూడూరు మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి ప్రకాష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు సుంకి శాల యాదగిరి మాదిగ మోత్కూర్ టౌన్ నాయకులు వస్తుప్పుల కృష్ణ మాదిగ వడ్డేపల్లి జగన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇండ్ల స్థలాలకై ఇంకెన్నాళ్లీ నిరీక్షణ

## గుడిసె వాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

## -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు






**హనుమకొండ/గుండ్ల సింగారం/జూన్14(జర్నలిస్ట్ వార్త) :**
పేదలు ఇండ్ల స్థలాల కోసం ఇంకెన్నాళ్లు నిరీక్షించాలని, పేదలు వేసుకున్న గుడిసెలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం హనుమకొండ మండలంలోని గుండ్ల సింగారంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వేసుకున్న గుడిసెలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు సందర్శించారు. అనంతరం గుడిసె వాసుల సమావేశ సభ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ ఇండ్ల స్థలాల కోసం, పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పేదలు పోరాడుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక, దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. పేదల కోసం పోరాటం చేసేది ఒక కమ్యూనిస్టులు మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇండ్ల స్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ ఇంకా రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. పేదలకు, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, ఎన్ ఎ స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మంచాల రమాదేవి, మునిగాల బిక్షపతి, బి. సంతోష్, కొట్టేపాక రవి, మాలోత్ శంకర్, మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్, గ్రామ పెద్దలు గాదె రాజన్న, మాదాసి కళ్యాణ్, గాదె మొగిలి, కట్కూరి కృష్ణ, నాయకులు పోనుగోటి రాము గోపాల్ చారి, పూజారి అమృతయ్య, తరాల సంపత్, కొడెపాక బాబు, పూజారి నరేందర్, గడ్డం గోవర్ధన్, పొన్నాల హరిక్రిష్ణ, రోంటాల దేవ, మమునూరు మాలోత్ మంగ, బైసా మౌనిక, నలువాల సంధ్య, రాధిక, గుంటీ రజిత, ఇమామ్, సురేష్ వందలాది గుడిసె వాసులు తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**తల్లాడ/జూన్14(జర్నలిస్ట్ వార్త):**
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మంజూరైన ఇండ్లకు శనివారం శంకుస్థాపన చేశారు. గ్రామానికి చెందిన రాగం సోమరాజుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుతమ కావడంతో గ్రామంలో తొలిసారిగా శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, గోవిందు సురేష్, చింతల నరేష్ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఇల్లు మంజూరు కావడం పట్ల ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికుళ్ళ పని చేయాలని పిలుపునిచ్చారు. తొలుత కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

## మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్






**వర్ధన్నపేట/జూన్14(జర్నలిస్ట్ వార్త):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడ పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరం గాను నాలుగవ తరగతిలో ప్రవేశాలు పొందుట కు ఆన్లైన్లో దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు వర్ధన్నపేట మండల విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-2026 విద్యా సంవత్సరమునకు గాను 4 వ తరగతి ప్రైవేశానికి విదార్థినీ, విదార్థుల ఎంపికకు 15.06.2025 సాయంత్రం 5.00 గం. లోపు **http://tgss telangana. gov.in/ website** లో నమోదు చేయవలెను. వర్ధన్నపేట మండలంలోని అన్ని పాఠశాలలో 3వ తరగతి ఉత్తీర్ణులైన విదార్థులు 01.09.2016 - 31.08.2017 మధ్య జన్మించిన, విద్యార్థిని విదార్థులు అర్హులు. రిజిస్ట్రేషను చేసుకున్న విద్దార్థినీ, విదార్థులు 18.06.2025 రోజున మండలస్థాయిలో ఎంపికకు జడ్పీహెచ్ఎస్ కట్ర్యాల, మం. వర్ధన్నపేట యందు గైడ్ టీచర్ తో ఉదయం 9:30లకు హాజరు కావాలని అన్నారు. పూర్తి వివరాలకు ఫిజికల్ డైరెక్టర్ సోమన్నసెల్ నంబర్. 9441454178. సంపాదించాలన్నారు

# వైరా ఎస్.ఐ. పి రామారావుని కలిసిన హ్యూమన్ రైట్స్ సొసైటీ బృందం




**వైరా/జూన్14(జర్నలిస్ట్ వార్త):** వైరా ఎస్ ఐ. రామారావును హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులుశనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం ఈ సొసైటీ ద్వారా పలు సామాజిక కార్యక్రమాలు చేస్తున్నామని, ప్రతి మండల కేంద్రం లో ఆశా కార్యకర్తలకు, డ్వాక్రా మహిళలకు, అంగన్వాడీ టీచర్ లకు, ఫీల్డ్ అసిస్టెంట్ లకు, హైస్కూల్ విద్యార్థులకు మానవ హక్కులు - చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని. ఎస్. ఐ. రామారావుకి వివరించారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ ద్వారా చేస్తున్న కార్యక్రమాల ఆల్బమ్ ను ఎస్ ఐ చూసి సభ్యులను అభినందించారు.నాకు కూడా సామాజిక కార్యక్రమాలంటే ఇష్టమని, మీరు చేసే కార్యక్రమాలలో అవకాశం చూసుకొని తప్పనిసరిగా పాల్గొంటానని ఆయన అన్నారు. సమాజంలో ఎక్కువగా సీనియర్ సిటిజెన్ యాక్ట్ పై అవగాహన కల్పించాలని వారు సూచించారు. అనంతరం ఎస్ ఐ రామారావుని హ్యూమన్ రైట్స్ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం, సహ వ్యవస్థాపకులు ఆదూరి మణి, వైరా మండల అధ్యక్షురాలు బుడిగి సునీత పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్, సిమెంట్ యాష్ ట్యాంక్ లారీ ఢీ

**కామేపల్లి/జూన్14(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లాకామేపల్లి మండలం మర్రిగూడెం సమీపంలో ఆర్టీసీ బస్సు... సిమెంట్ యాష్ లారీ ఢీకొనడంతో ఇరువురు డ్రైవర్లకు తీవ్ర గాయాలుకాగాబస్ లోని ప్రయాణికులకు గాయాలైనాయి. వారిని చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించి నట్లు శనివారం ప్రయాణికులు తెలిపారు విరలోకి వెళ్తే.ఇల్లందు మీదుగా కోదాడ వెళుతున్న లారీ ఖమ్మం నుండి ఇల్లందు వస్తున్న ఆర్టీసీబస్. లారీ ముందు ఉన్న వాహనాన్ని ఓవర్ టెక్ చేయబోయి ఆర్టీసీ బస్ ను ఢీ కొట్టాడు. లారీ డ్రైవర్ మరియు బస్ డ్రైవర్ లు ఇద్దరు క్యాబిన్ లో ఇరుక్కున్నారు. అతికష్టం మీదా డ్రైవర్ల ను బయటకు తీసి చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల కు తరలింపు. బస్ లో సుమారు 40 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈప్రమాదంతో ఇరువైపులా నిలిచిపోయిన వాహనాలు ట్రాఫిక్ ని క్రమబద్ధీకరిస్తున్న పోలీసులు.



# క్రీడా పాఠశాలలో ప్రవేశం కొరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

**- ఎంఈఓ శ్రీనివాస్**



**రాయపర్తి/జూన్14(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు క్రీడా పాఠశాలలో ప్రవేశం కొరకు దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడా పాఠశాలలో 2025- 26 సంవత్సరం విద్యార్థులు నాలుగో తరగతి కొరకు ఎంపిక చేయడానికి రాష్ట్రంలో ఉన్న మూడు స్పోర్ట్స్ స్కూల్స్ హకీంపేట, కరీంనగర్, అదిలాబాద్ లో 8 -9 సంవత్సరాల వయసు ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. **tgss. telangana. gov. In** ద్వారా ఈ నెల 15 సాయంత్రం 5:00 గంటలలోపు అప్లై చేసుకోవాలని అన్నారు వారి మండల స్థాయిలో ఎంపిక 19-6- 2025 లోపు ఫిజికల్ టెస్ట్ ద్వారా ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని, జిల్లా స్థాయి నుంచి మూడు పాఠశాలలకు ఒక్కొక్క పాఠశాలలో బాలురు 20 మంది బాలికలు 20 మంది,మొత్తం 40 మంది చొప్పున 120 మందిని మన స్టేట్ లెవెల్లో ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.తల్లిదండ్రులు,ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాల యాజమాన్య%శీ% స్పందించి ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవాల్సిందిగా కోరారు.

# సఖి సేవలపై అవగాహన



**పర్వతగిరి/జూన్14(జర్నలిస్ట్ వార్త):**మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో సఖి సెంటర్ సేవలు, మహిళల హక్కులు చట్టాలపై పర్వతగిరి మండలంలోని బూర్గుమల్ల , అన్నారం షరీఫ్ గ్రామాలలో శనివారం అవగాహన కల్పి%శీ%చారు. ఇందులో భాగంగా సఖి సెంటర్ సోషల్ కౌన్సిలర్ నూర్జహాన్ మాట్లాడుతూ మహిళా, శిశు, దివ్యాంగుల,వయోవృద్ధులశాఖ అధ్వర్యంలో సఖి సెంటర్ పనిచేస్తాయని ,మహిళలకు, పిల్లలకు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ, భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్ లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందని తెలిపారు . వృద్ధులకి సమస్య ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 14567 కి, పిల్లలకు సమస్యలు ఎదురైతే 1098 కి ఫోన్ చెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో కేసు వర్కర్ స్వప్న, వివోఏ జోష్ణ స్రవంతి,గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన మల్యాల దేవేందర్.

**ఎల్ఓసి లెటర్ ద్వారా సంతోష్ ప్రాణాలను కాపాడిన ఎమ్మెల్యే నాగరాజు**



**వర్ధన్నపేట/జూన్14(జర్నలిస్ట్ వార్త):**వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్, తన కుమారుడు మల్యాల సంతోష్ ప్రాణాలను కాపాడినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గార్ల చిత్రపటాలకు పాలాభిషేకం శనివారం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.సంతోష్ ఇటీవల తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న క్రమంలో పరిస్థితి విషమించిన విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో గ్రామస్థులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి తెలియజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి సిఎంఆర్ఎఫ్ ద్వారా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంతోష్కు రూపాయలు 2 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసి మంజూరు చేయించారు. ఫలితంగా సంతోష్ ప్రాణాలు రక్షించబడ్డాయని కృతజ్ఞతగా మల్యాల దేవేందర్ కుటుంబ సభ్యులు,గ్రామస్థులు కలసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మల్యాల దేవేందర్ మాట్లాడుతూ నా కొడుకు ప్రాణాలు కాపాడిన మహనీయులైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు కి జీవితాంతం రుణపడి ఉంటాంమని తెలిపారు.ఈ కార్యక్రమంలొ జిల్లా నాయకులు బిర్రు రాజు, యువజన నాయకులు తాటికాయల దిలీప్ గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఆధార్ అప్డేట్ గడువు పొడిగింపు

న్యూఢిల్లీ,**జూన్ 14( జర్నలిస్ట్ వార్త):** ఆధార్ అప్డేట్ చేసుకునే వారికి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఉడాయ్ మరోమారు వెసలుబాటు కల్పించింది. ఆధార్ అప్డేట్ చేసుకునేందుకు ఇచ్చిన గడువును మరోసారి పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. సంబంధిత డాక్యుమెంట్లను ఉచితంగా అప్లోడ్ చేసుకునేందుకు ఇచ్చిన గడువు జూన్ 14వ తేదీతో..ముగియనుండగా ఉడాయ్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా శనివారం వెల్లడించింది. ఈ నిర్ణయం వల్ల లక్షలాది మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందని స్పష్టం చేసింది. మై ఆధార్ పోర్టల్ ద్వారా ఉచితంగా ఈ డాక్యుమెంట్లను అప్ లోడ్ చేసుకోవచ్చు. ఆధార్ డేటాబేస్లో ప్రస్తుతం.. కచ్చితమైన సమాచారాన్ని ఉంచేందుకు ఆధార్ హోల్డర్లకు ఉడాయ్ ఈ అవకాశం కల్పిస్తోంది. గుర్తింపు పొందిన ఆధారాలు, చిరునామాకు సంబంధించిన పత్రాలను ఆన్లైన్లో ఉచితంగా అప్డేట్ చేసుకునేందుకు అనుమతిస్తోంది. వివాహం కావడం.. ఉన్నత చదువులు, తదితర కారణాల వల్ల కొందరు వేర్వేరు ప్రదేశాలకు మారుతూంటారు. అలాంటి వారికి ఇది ఉపయుక్తంగా ఉండనుంది. మరోవైపు ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయ్యి ఉంటుందో వారు కూడా తమ వివరాలను అప్డేట్ చేసుకోవాలని గతంలో ఉడయ్ సూచించిన సంగతి తెలిసిందే.

# పనికిరాని కాళేశ్వరం ప్రాజెక్టును రద్దు చేయాలి

**కేసీఆర్ అంటేనే కాళేశ్వరం అన్నవాళ్లు తప్పుకుంటున్నారు -కార్పొరేట్ శక్తుల కోసం తలసరి ఆదాయంపై కేంద్రం తప్పుడు లెక్కలు**

**కమ్యూనిస్టులను లేకుండా చేసేందుకే కగార్ ఆపరేషన్ - ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**



**హనుమకొండ/జూన్14(జర్నలిస్ట్ వార్త) :** కాళేశ్వరం ప్రాజెక్టుపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని, ప్రజలపై భారం మోపే కాళేశ్వరం ప్రాజెక్టును రద్దు చేయాలని అన్నారు. దాని నిర్వహణ కోసం ఏటా వేల కోట్ల రూపాయల ప్రజల సొమ్మును ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దు అని సూచించారు. శనివారం హనుమకొండ లోని హరిత కాకతీయ హోటల్ లో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. కేసీఆర్ అంటే కాళేశ్వరం అంటే కేసీఆర్ అన్నోళ్లు నేడు నోరు మూసుకున్నారని, తన మెదడును కరిగించి డిజైన్ చేశానని, కాళేశ్వరం కు అన్నీ నేనే అన్న కేసీఆర్ ఇప్పుడు నాకు సంబంధం లేదంటున్నారని చెప్పారు.కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ బాధ్యత ఇంజనీర్ లదే అని నేడు తప్పించుకుంటున్నారని,ఇది అన్యాయమని అన్నారు. తుమ్మిడి హెట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టును మహారాష్ట్ర అనుమతి ఇవ్వలేదని, అందుకే కాళేశ్వరం కు మార్చామని,హరీష్ రావు అంటున్నారని, అలా అని జనాలను ముంచే ప్రాజెక్టు కడతారా అని ప్రశ్నించారు.

140మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు కట్టాలని మేము డిమాండ్ చేశామని, అక్కడ ప్రాజెక్టు నిర్మిస్తే అన్ని జిల్లాలకు సాగునీరు అందేదని చెప్పారు. కాళేశ్వరం నిర్మించాక ఒక చుక్కనీరు అదనంగా ఇవ్వలేదని, నేడుపంటలకు వచ్చేవి ఎల్లంపల్లి నీళ్లేనని చెప్పారు.

**కృత్రిమంగా పేదలు లేని దేశంగా చూపాలని కుట్ర**

భారతదేశం ఆర్థికంగా జపాన్ ను దాటి నాల్గవ స్థానం ఆక్రమిం చిందని కేంద్ర సర్కార్ అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను మభ్య పెడుతుందని, కృత్రిమంగా పేదలు లేని దేశంగా చూపాలని ప్రయత్నిస్తున్నదని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. ఆర్థికంగా దేశం అభివృద్ధి చెందితే అసమానతలు ఎందుకు పోలీ దని, ప్రజలు పేదరికంలో ఎందుకు మగ్గుతున్నారని ప్రశ్నించారు. ప్రతిరోజు రూ.280ల నుండి రూ.320లు సంపాదిస్తే పేదలు ధనవంతులుగా ఎలా మారుతారని ప్రశ్నించారు. నెలకు రూ.8వేలకు కుటుంబాన్ని ఎలా పోషించుకుంటారన్నారు. నెలకు 20వేల రూపాయల ఆదాయం ఉన్నా పేదవారుగానే పరిగణించాలని అన్నారు. బతుకుదెరువు లేకుండా అర్ధాకలితో ప్రజలు జీవనం సాగిస్తున్నారని, ప్రపంచ దేశాలో ఆకలితో అలమటిస్తున్నవారిలో దేశం 101 స్థానంలో నిలిచిందని, ప్రజ లకు విద్య, వైద్యం కల్పించటంలో, కొనుగోలు శక్తిలో 124 స్థానంలో నిలిచినట్లు సూచికలు తెలుపుతున్నాయన్నారు. కేంద్రం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, వాస్తవాలను మరుగునపడేసేందుకు

తప్పుడు ప్రచారం చేస్తుందని అన్నారు.

**కమ్యూనిస్టులను లేకుండా చేసేందుకే కగార్ ఆపరేషన్**

కేంద్ర ప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని, ఆపరేషన్ కగార్ పేరుతో కమ్యూనిస్టులను లేకుండా చేయాలని కలలు కంటున్నదని విమర్శించారు. కమ్యూనిస్టుల మృతదేహాలను చూసి కేంద్రం భయపడుతోందని, పోలీసుల కాల్పుల్లో చనిపోయిన నంబాల కేశవరావు మృతదేహాన్ని ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. మావోయిస్టులు తప్పు చేస్తే చట్టప్రకారం కేసులు పెట్టాలని, 2026 మార్చి నాటికి మావోయిస్టులను అంతం చేస్తామని చెప్పడం ఒక ఫ్యూడల్, గూండా, ఫాసిస్ట్ పాలనకు నిదర్శనం అని అన్నారు. మావోయిస్టులు లొంగిపోతామన్నా, చర్చలకు సిద్ధం అని ప్రకటించినా హతమార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నారని, కానీ ఒక్క నంబాల కేశవరావును చంపితే దేశంలో కోట్లాది మంది స్పందించారని, అదీ కమ్యూనిస్టులకు ఉన్న మానవతావాదానికి నిదర్శనం అని అన్నారు. ఈ మీడియా సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్





**రాయపర్తి/జూన్14(జర్నలిస్ట్ వార్త):**
యువత చదువుతోపాటు క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వెంకటేశ్వర పల్లి,సన్నూరు,పెరికేడు,విద్యానగర్ తండా గ్రామాలలోని యువతకు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత ఉంటుందని అన్నారు.క్రీడలలో రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని అన్నారు.ప్రతి ఒక్కరు చదువు తో పాటు క్రీడలలో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, గారె నర్సయ్య, ఐత రాంచందర్, గజావెల్లి ప్రసాద్, చందు రాము,సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, గూబ అశోక్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మను, జాటోత్ అనిల్, ప్రవీన్,మాజీ సర్పంచ్ నలమాష సారయ్య, గూబ ఎల్లయ్య, చిన్నాల రాజబాబు,గ్రామ పార్టీ అధ్యక్షులు పోతుల కొమురుమళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయాలు





**రాయపర్తి/జూన్14(జర్నలిస్ట్ వార్త):**
మండలంలోని వెంకటేశ్వర పల్లి,సన్నూరు, కొండాపురం, ఏకెతండా,కొత్తూరు, పెరికెడ్,రాయపర్తి, శివరామాపురం,కాట్రపల్లి,గ్రామాలలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను శుక్రవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్ మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ఆర్ ల్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లిపూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు లిసురేందర్ రాథోడ్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి,అమ్మి రెడ్డి,గారె నర్సయ్య, ఐత రాంచందర్, పెరటి యాదవ రెడ్డి,గజవెల్లి ప్రసాద్,చందు రాము యాదవ్, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మను, జాటోత్ అనిల్, దికొండ సంతోష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.